ప్రజాశక్తి
ఆదివారం 30 నవంబర్ 2025



జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక హరనాథపురం ప్రాంతంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో డిసెంబరు 1న ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ లీలారాణి పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను శనివారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ జెసి మొగిలి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో నెల్లూరు కార్పొరేషన్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, బుచ్చిరెడ్డిపాలెం మునిసి పాలిటీల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం మెప్మా "నిపుణ" సంస్థతో కలిసి విప్రో, యాక్సిస్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లు, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీ, ముత్తూట్ గ్రూప్ తదితర 50 కంపెనీలను జాబ్ మేళాకు ఆహ్వానించామన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

గంజాయి మాఫియా ఆటకట్టించాలి..!

-సిపిఎం నేత పెంచలయ్య అంత్యక్రియలు
-వందలాదిగా తరలివచ్చిన జనం
-వి. శ్రీనివాసరావు నివాళి
-పోలీసుల కాల్పులు.. ఒకరికి గాయాలు
కస్టడీలో ఆరుగురు

గంజాయి ముఠా చేతిలో అత్యంతదారుణంగా హత్యకు గురైన సిపిఎం నాయకులు, ప్రజా కళాకారులు కె. పెంచలయ్యకు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి..సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆయన భౌతికకాయానికి నివాళి అర్పించారు.. కుటుంబ సభ్యులను పరామర్శించారు.. పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని, భరోసా ఇచ్చి అంతయయాత్రలో పాల్గొన్నారు. నేడు రాష్ట్ర వ్యాపితంగా హత్యకు నిరసనగా నిరసన దినం పాటించాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 2న నెల్లూరు జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు.వైసిపి, టిడిపి, కాంగ్రెస్, సిపిఐ మద్దతు ప్రకటించాయి. ప్రధాన నిందితుడిగా భావిస్తోన్న జేమ్స్ ఇంటికి స్థానిక ప్రజలు నిప్పుపెట్టారు. ఈ హత్యలో 14 మంది పాల్గొనగా ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాదక ద్రవ్యాలు.. గంజాయికి వ్యతిరేకంగా సిపిఎం పోరాటం కొనసాగిస్తుందని ఆ పార్టీ ప్రకటించింది.

పెంచలయ్య భౌతికకకాయం వద్ద నివాళి అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి -ప్రతినిధి నెల్లూరు : ప్రజా గాయకులు, సిపిఎం నాయకులు కె.పెంచలయ్య అంత్యక్రియలు ముగిశాయి. శుక్రవారం గంజాయి ముఠా చేతిలో అత్యంత దారుణ హత్యకు గురైన పెంచలయ్య మృతదేహానికి శనివారం ఉదయం నెల్లూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద పోస్టుమార్టం నిర్వహించారు. సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. సిపిఎం రాష్ట్ర క్యార్యదర్శి వి. శ్రీనివాసరావు, నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జనసేన నాయకులు గునుకుల కిషోర్, భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. హంతకులను అరెస్ట్ చేయాలని, పెంచలయ్య ఆశయాలు కొనసాగిస్తామని పెద్ద ఎత్తున నినదించారు. అనంతరం ఆస్పత్రి మార్చురీ నుంచి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ హత్యను నగర ప్రజలు తీవ్రంగా ఖండించారు.

అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర..!

పెంచలయ్య అంతిమయాత్ర అశ్రునయానాల మధ్య సాగింది. శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు నెల్లూరు నగరంలోని ఆర్‌డిటి కాలనీలో ఆయన నివాసం నుంచి సాగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ సిపిఎం పతాకాన్ని పెంచలయ్య భౌతికకాయంపై కప్పారు. "గంజాయి ముఠా ఆటకట్టించాలని," పెంచలయ్య ఆశయం కొనసా గిస్తామని పెద్ద పెట్టున నినదించారు. స్థానిక ప్రజలు పెంచల య్య పేదల కోసం పనిచే శారని కన్నీరు మున్నీరై య్యారు. చిన్న, పెద్ద, మహిళలు అందరూ పెంచలయ్యను గుర్తుచేసుకొని అంతిమయాత్రలో పాల్గొన్నారు. సిపిఎం నాయకులు, కార్య కర్తలు, ప్రజా సంఘాల నాయకులతోపాటు, స్థానిక ప్రజలు వందలాది మంది అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆర్‌డిటి కాలనీ నుంచి సుంద రయ్య కాలనీ పడారుపల్లి, భక్తవత్సలనగర్, మాగుంట లేవుట్, విజయమహల్ గేటు మీదుగా పెన్నానది తీరంలోని బోడిగాడితోట వరకు అంతిమ యాత్ర సాగింది. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈఅంతిమ యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంక టేశ్వర్లు, ఎం. మోహన్‌రావు, కె. అజయ్‌కుమార్, మంగలి పుల్లయ్య, నగర కార్యదర్శ కత్తి శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ , వైసిపి నాయకులు అరవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కాల్పులు... ఒకరికి గాయాలు...!

ప్రజా గాయకులు కె. పెంచలయ్య హత్య జరిగిన వెంటనే నెల్లూరు రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు నేతృత్వంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆర్‌డిటి కాలనీలో గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్న అరవ కామాక్షి హత్యకు సూత్రధారిగా పోలీసులు పేర్కొన్నారు. 14 మందికి సుపారీ ఇచ్చి హత్యకు పతకం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలంలో 12 మంది ఉన్నట్లు తెలిసింది. పెంచలయ్యను అత్యంత కిరాతంగా హత్య చేశారు. శరీరం మొత్తం కత్తిగాట్లుతో నిండిపోయింది. పోస్టుమార్టం చేసిన వైద్యులు, చూసిన ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం తెల్లవారు జామున కోవూరు సమీపంలోని సుగర్ ఫ్యాక్టరీ వద్ద హంతకులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కత్తితో పోలీసులపై దాడికి దిగారు. కానిస్టేబుల్ ఆది నారాయణకు రెండు చోట్ల గాయాలైయ్యాయి. పరిస్థితి సీరియస్ కావడంతో నెల్లూరు రూరల్ సిఐ వేణు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఇందులో హత్యలో ప్రధాన ముద్దాయి జేమ్స్ కాలికి గాయమైంది. ఇద్దరిని పోలీసులు నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. ఇద్దరికి వైద్యం అందిస్తు న్నారు.

పెంచలయ్య భౌతికకాయాన్ని చూసేందుకు మార్చురీ వద్దకు వచ్చిన ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

హంతుకుడు జేమ్స్ ఇల్లు దగ్ధం..

పెంచలయ్య హత్య కేసులో ప్రధాన ముద్దాయి జేమ్స్ ఇంటిని స్థానిక ప్రజలు దగ్గం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్యతోపాటు ఒకే వీధిలో జేమ్స్ కుటుంబం కాపురం ఉంటుంది. ఆయన అక్క అరవ కామాక్షి గంజాయి.. మాదక ద్రవ్యాలు.. దొంగత నాలకు యువకులను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య, స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. కామాక్షిని తమ కాలనీకి రావద్దంటూ నిర్ణయం చేశారు. దీంతో అక్కస్సు పెంచుకున్న జేమ్స్ మరికొందరికితో కలిసి పెంచలయ్యను హత్య చేశారని ఆరోపణలున్నాయి. దీంతో శుక్రవారం రాత్రి స్థానికులు జేమ్స్ ఇంటికి నిప్పు ఎట్టారు. ఇంట్లో ఉన్న సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. తమ ప్రాంతానికి ఇక రాని వ్వమని.. గంజాయి అమ్మవద్దంటే చంపేస్తారా అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతిమయాత్రలో వందలాదిగా పాల్గొన్న జనం

ఆసుపత్రి ప్రాంగణం వద్ద నిరసన తెలుపుతోన్న సిపిఎం నేత వి. శ్రీనివాసరావు, నేతలు, కార్యకర్తలు

పెంచలయ్య హత్యకు నిరసనగా

2న నెల్లూరు జిల్లా బంద్

-పలు రాజకీయ పార్టీల మద్దతు
-మాఫియాకు హెచ్చరిక కావాలి - వివిఎస్ఆర్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

గంజాయి ముఠా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య హత్యకు నిరసనగా డిసెంబర్ 2న నెల్లూరు జిల్లా బంద్ నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య బౌతికగాయం వద్ద. పార్టీ పతాకాన్ని కప్పి నివాళి అర్పించారు. అక్కడ జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. గంజాయిని ఎదుర్కొనే సమయంలో పెంచలయ్య ప్రాణాలు పొగొట్టుకున్నారన్నారు. మాఫీయాకు హెచ్చరిగా డిసెంబర్ 2న జరిగే నెల్లూరు బంద్ జరగాలన్నారు. టిడిపి,వైసిపి, సిపిఐ, కాంగ్రెస్‌పార్టీలు మద్దతు పలికాయని, . నెల్లూరు తోపాటు, రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి ముఠాల ఆగడాలు సాగనివ్వమని హెచ్చరించారు. ప్రభుత్వం ఇలాంటి వ్యక్తల పట్ల ఖఠినంగా వ్యవహరించాలని, పోలీసుల భయం లేకపోవ డంతోనే పట్టపగలు ప్రజానాయకున్ని అంత్యంత దారుణంగా హత్య చేశారన్నారు. సిపిఎం పెంచలయ్య కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటుందన్నారు. పిల్లల చదవులు, ఆర్థికంగా నిలదొక్కోవడానికి సాయ పడుతుం దని భరోసా ఇచ్చారు. హత్యకు నిరసనగా మూడు రోజులు నెల్లూరు జిల్లా వ్యాపితంగా నిరసన దినం పాటించాలని పిలుపు నిచ్చారు. ఆదివారం రాష్ట్ర వ్యాపితంగా నిరసన తెలుపుతా మన్నారు. . గంజాయినీ తరమేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పోలీసు వ్యవస్థకే ఇది సవాల్ అన్నారు. గ్రామాలు,ప్రజల మధ్య అసాంఘిక శక్తులకు తావులేకుండా చూడాలని పిలుపునిచ్చారు.

మీడియాతో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

దిత్వా వాయు 'గండం'..!

కంట్రోల్ రూమ్ ఏర్పాటు - మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచన

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ వాయుగుండంగా బలపడే అవకాశం ఉండనుందని విశాఖపట్నం తుఫాన్ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో.. జిల్లాలో ఈ నెల 30, డిసెంబర్ 1వ తేది వరకు రెండు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు,తీరా ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ముందస్తుగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదని ఆయన సూచించారు. నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, పీఆర్, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉంటూ..తగు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల దష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోలు రూంను ఏర్పాటుచేశారు. . వర్షాల వలన ఇబ్బందులు తలెత్తితే కంట్రోలు రూం నెంబర్లు : 0861- 2331261, 79955 76699 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.



15 ఏళ్లుగా వెట్టి చాకిరీ..

గిరిజనుడికి విముక్తి - సిపిఎం చొరవ

ప్రజాశక్తి -గుడ్లూరు

ఓ బాతుల వ్యాపారి దగ్గర చిక్కుకుని 15 ఏళ్ల నుంచి వెట్టి చాకిరీతో మగ్గిపోతున్న ఓ మూగ వ్యక్తికి సిపిఎం చొరవతో ఎట్టకేలకు విముక్తి లభించింది. గుడ్లూరులోని సిపిఎం నాయకులు అన్వేషణ సాగించి అతడికి తల్లి దండ్రులు, బంధువులు ఉన్నట్లు తెలుసుకుని సమాచారం ఇచ్చారు. దీంతో వారొచ్చి తమ బిడ్డను చూసుకుని సంతోషం వెలిబుచ్చారు.ఈ ఘటన శనివారం గుడ్లూరు జరిగింది. వివరాల మేరకు

గుడ్లూరులోని దేవరకొండ శ్రీను బాతుల వ్యాపారం చేస్తుంటాడు.అతని దగ్గర సుమారు 15 ఏళ్ల నుంచి ఓ మూగ యువకుడు పనిచేస్తున్నాడు. సుదీర్ఘ కాలంగా అక్కడే పనిచేస్తుండటంతో పరిసర ప్రాంత వాసులకు అనుమానం వచ్చింది. బాతుల వ్యాపారి ఇంటి సమీపంలో ఉన్న గిరిజన కాలనీలో నివాస ముండే సిపిఎం కార్యకర్త పొట్లూరు రామచంద్రయ్య మూగ యువకుడితో పరిచయం పెంచుకున్నాడు. స్నేహంగా మెలిగాడు. మూగ యువకుడు చెప్పే సజ్ఞలు ఆధారంగా అతడు వెట్టి చాకిరిలో ఉన్నట్లు గమనించాడు. ఐదేళ్ల కిందట బాధితున్ని సిపిఎం నాయకులుకి పరిచయం చేశాడు. సిపిఎం నాయకులు బాధితుడికి ఏదైనా సాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఇప్పించాలని ప్రయత్నం చేశారు. బాధితుడి అసలు చిరునామా తెలుసుకుంటున్నారని అనుమానించిన బాతుల వ్యాపారి బాధితుడిని ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న తన బాతుల కేంద్రాల వద్దకు తీసుకెళ్లాడు. దీంతో సిపిఎం నాయకులు బాధితుడి తల్లిదండ్రులు, బంధవులు కోసం అన్వేషణ సాగించారు. గుంటూరు జిల్లా రేపల్లె దగ్గర ఉన్న లంక అనే గ్రామంలో బాధితుడు తల్లిదండ్రులు, బంధువులు ఉన్నట్టు తెలుసుకుని వారికి సమాచారం పంపారు. నెలరోజుల కిందట గుడ్లూరుకు బాధితుడు రావడంతో సిపిఎం నాయకులు బాధితుడి బంధువులకి సమాచారం పంపారు.బాధితుడు తల్లిదండ్రులు, బంధువులు ఆగమేఘాల మీద గుడ్లూరు చేరుకున్నారు. బాతులు వ్యాపారి దగ్గర చిక్కుకున్న బాధితుడు రాము చూసి రాము తమ బిడ్డేనని తండ్రి కన్నీటి పర్యంతమయ్యాడు. సిపిఎం నాయకులు చేసిన మేలు మరిచిపోలేమని కతజ్ఞతలు తెలిపారు. పరిస్థితిని గమనించిన బాతుల వ్యాపారి సిపిఎం నాయకుల సమక్షంలో బాధితుడు రాముని వారికి అప్పజెప్పారు. గుడ్లూరు మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవయ్య, గ్రామస్తులు స్థానిక సిపిఎం నాయకులు అభినందించారు.

బాతుల దొడ్డిలో శ్రమ చేస్తున్న బాధితుడు రాము

రైల్వేస్టేషన్‌లో తప్పిపోయి..

బాధితుడు తండ్రి వసంతరావు, మామ శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు సుమారు 15 ఏళ్ల కిందట విజయవాడ రైల్వే స్టేషన్‌లో తప్పిపోయిన రాముకు అప్పుడు 19 ఏళ్ల వయస్సు అన్నారు. అప్పటి నుంచి సుమారు ఐదేళ్లపాటు ఆంధ్రా,తెలంగాణ ప్రాం తాల్లో వెతికినా ఆచూకీ దొరకలేదన్నారు. సిపిఎం నాయకుల సహకారంతో తమ బిడ్డ దక్కాడని ఆందనం వ్యక్తం చేశారు.

మహిళలకు రక్షణ కరువు : వైసిపి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : కూటమి ప్రభుత్వంలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, వారికి రక్షణ లేదని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత విమర్శించారు. శనివారం డై కాస్ రోడ్డులోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.వైసిపి మహిళా విభాగం జనరల్ ఫోర్ అధ్యక్షురాలు మోయల్ల గౌరీ, తోటపల్లి గూడూరు జడ్పిటిసి సభ్యులు ఎంబేటి శేషమ్మ, పొదలకూరు ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ కళ్యాణి, దువ్వూరు వారి పాలెం సర్పంచి కష్ణవేణి ఉన్నారు.

'మాలకొండ' ఆదాయం రూ.7.74 లక్షలు

ప్రజావక్తి -వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనసింహస్వామి ఆలయానికి శనివారం భక్తుల నుంచి రూ. 774,586 ఆదాయం లబించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ మార్గాల నుంచి ఆదాయం లభించినట్లు తెలిపారు. మరో వైపు శనివారం కనిగిరి ఎంఎల్‌ఎ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆలయాన్ని దర్శించుకున్నారు.

విద్యార్థుల ప్రతిభ

కందుకూరు : పట్టణంలోని నారాయణ స్కూలు ఈ ఈ టెక్నో ప్రైమరీ విద్యార్థులు ఒంగోలులో జరిగిన మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ లో అత్యంత ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం పెద్దిరెడ్డి, ఆర్ అండ్ డి హెడ్ నీలిమ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ అనీష్ భాను ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఉలవపాడు : అతివేగంతో ముందు వెళ్తున్న ఆటోను వెనుక వైపుగా బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని రాజుపాలెం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగింది. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ టెంకాయ చెట్ల పాలెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో కూలి పనికి వెళ్తుండగా రాజుపాలెం జంక్షన్ సమీపంలో ఒంగోలు వైపు నుంచి నెల్లూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు అతివేగంగా, నిర్లక్ష్యంగా, ముందు వెళుతున్న ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది వ్యవసాయ కూలీలు పనికి వెళ్తుండగా టెంకాయ చెట్ల పాలెం చెందిన వాయల.లక్ష్మికి బలమైన తీవ్ర గాయాలతో సంఘటన స్థలం లోనే అక్కడికక్కడే మతి చెందారు. ఆటోలు ప్రయాణిస్తున్న కూలీలకు తీవ్ర గాయాలతో స్థానిక ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు నిమ్స్ వైద్యశాలకు తరలించారు. ఉలవపాడు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

తోటపల్లిగూడూరు : నిత్యం బోధనా కార్యక్రమాలతో బిజీగా ఉండే ఉపాధ్యాయులకు ఆటవిడుపుగా ప్రభుత్వం మండల స్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉపాధ్యాయులకు శనివారం నుంచి ఆటల పోటీలు ప్రారం భమయ్యాయి. మండల స్థాయిలో ఉపా ధ్యాయులకు చిన్నచెరుకూరు జిల్లాపరిషత్ ఉన్నత పా ఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండల స్థాయి క్రికెట్ టీమ్‌ను ఎంపిక చేశారు. ఎంఇఒ-2 జయరామనాయుడు, ప్రధానోపాధ్యాయురాలు బి. పద్మజ, పాఠశాల ఫిజి కల్ డైరక్టర్స్ కె. మల్లికార్జున రావు, బాబు, శ్రీనివాసులు, సుమతిలు పర్యవేక్షించారు.

గుడ్లూరు : గుడ్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఇఒ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల మధ్య మండల స్థాయి ఆటల పోటీలు శనివారం నిర్వహించారు మండలంలోని బసిరెడ్డి పాలెం చిన్నలాటరపి చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొని కోలహాలంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఎంపిడిఒ వెంకటేశ్వరరావు పి డి సి సి ప్రెసిడెంట్లు దామా వెంకటేశ్వరరావు మహిళ అధ్యక్షురాలు జోనల్ గడ్డ రమణమ్మ హెచ్ఎం రామ్మోహన్ పీడీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం..!

-'ప్రకాశం'లోకి కందుకూరు
-చంద్రబాబుకి ప్రజలు రుణపడి ఉంటారు..
-ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : తాము అధికారంలోకి వస్తే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతామని ప్రజలకు మాట ఇచ్చాం.. ఇప్పుడు నిలబెట్టుకున్నాం.. అని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపిందన్నారు. రామాయపట్నం పోర్టు, దాని అనుబంధ పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వ సొమ్మును దోచుకుందామనే ఆలోచనతోనే గత వైసిపి ప్రభుత్వం, ప్రజలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ప్రకాశంలో కలిపిందన్నారు. దీనికి సహకరించిన సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, క్యాబినెట్ సబ్ కమిటీ మెంబర్లు, మంత్రులకు కందుకూరు ప్రజలు రుణపడి ఉంటారని ఇంటూరి తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారు..

కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు. జిల్లాల పునర్విభజన కోసం ఏర్పాటుచేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులను కూడా కలిసి ధన్యవాదాలు తెలిపారు

'ఇంటూరి'కి సన్మానం

కందుకూరు పట్టణ టిడిపి, జెఎసి ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుని శనివారం వేరువేరు గాఘనంగా సత్కరించారు.కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు ఎమ్మెల్యే ఇంటూరి చేసిన కషిని ఈ సందర్భంగా నాయకులు ప్రశంసించారు. కందుకూరును ప్రకాశంలో కలిపేందుకు పట్టుదలతో కషి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. ముఖ్య నాయకులు పాల్గన్నారు.

టెక్నికల్ కోర్సులు నేర్చుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : టెక్నాలజీ పరంగా వస్తున్న పెను మార్పులను గమనిస్తూ విద్యార్థులు అప్డేట్ కావాలని, అందుకు సంబంధించిన కోర్సులపై పట్టుసాధిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించగా ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఎంఎల్‌ఎ నాగేశ్వరావు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, ఫార్మా లాంటి రంగాల వైపు యువత దష్టి సారించాలని పిలుపు నిచ్చారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గాయత్రి కాలేజీ ప్రిన్సిపాల్ సి.హెచ్ రామకృష్ణ భరద్వాజ, గీతా శ్రీనివాసరావు, శ్రీవిద్య హై స్కూల్ కరస్పాండెంట్ రమణయ్య,వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : పొగాకు నారుమడులపై విజిలెన్స్ అధికారి ఎమ్. సత్యశ్రీనివాస్ కందుకూరు వేలం కేంద్రం నెంబరు: 26,27 పరిధిలోని ఓగూరు, పొన్నలూరు, జి. ఉప్పలపాడు గ్రామాల్లోని పెంచుతున్న నారు మడులను తమ బందంతో శనివారం పరిశీలించారు. విజిలెన్స్ అధికారి సత్యశ్రీనివాస్ మాట్లాడుతూ గత ఏడాదిఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని 2025-26 పంట కాలం నుంచి నారుమడి దశ నుండే పొగాకు బోర్డు పొగాకు పంట సాగును నియంత్రించే విధముగా చర్యలు చేపడతుందని తెలిపారు. విజిలెన్స్ బందం తో పాటు పొగాకు బోర్డు అధికారులు వేలం నిర్వహణాధికారి బి. చంద్రశేఖర్,రాజగోపాల్ క్షేత్ర సహాయకులు మోతీలాల్, రామకష్ణ, జ్యోత్స్న ఉన్నారు.

ఓ 'చింటు' దీన గాథ..!

యజమాని కోసం కన్నీళ్లు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : ఓ ముద్ద అన్నం పెడితే విశ్వాసం చూపే జంతువు కుక్క.. పుస్తకాల్లోనూ, కథల్లోనూ చదువుతుం టాం...కళ్ల ముందు కనిపించిన ఓ చింటు కథ చూసిన వారందరి కళ్లు చమ్మగిల్లాలా చేశాయి... గంజాయి ముఠా శుక్రవారం రాత్రి ఆర్‌డిటి కాలనీకి చెందిన ప్రజా కళాకారులు, సిపిఎం నాయకులు పెంచలయ్యను అత్యంత కిరాతంగా హత్యచేసిన విషయం తెలిసిందే... పెంచలయ్య ల్యాబ్ కుక్కలు చిన్ననాటి నుంచి పెంచుతు న్నారు. ఇంట్లో బిడ్డలా చూసుకున్నాడు..ఆయనకు అత్యంత ప్రేమపాత్రురాలు... దాని పేరే "చింటు" మరణవార్త తెలిసినవెంటనే శుక్రవారం రాత్రి నుంచి భోజనం చేయలేదు. ఆసుపత్రివద్దకు వచ్చి మార్చురి రూమ్ వద్ద పడిగాపులు కాచింది... వర్షంలో తడుస్తూ, అటు, ఇటు తిరుగుతూ అందరినీ చూస్తూ...కన్నీళ్లు పెట్టుకుంది...ధీనంగా కూర్చోని తమ యజమాని కోసం ఎదురుచూసింది.. మార్చురీ నుంచి భౌతికకాయ బయటకు రాగానే అక్కడ కలియతిరిగింది. సిపిఎం నాయకులు, ప్రజలు నిరసన ర్యాలీ నిర్వహిస్తుంటే అక్కడకు ఎవ్వరినీ రానివ్వకుండా కాపలా కాచింది...ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చింది.. అక్కడ దీనంగా కూర్చోంది. అంతిమయాత్ర జరుగుతుంటే ముందుభాగాన నడిచింది... నగరమంతా అంతిమయాత్రలో పాల్గొంది. యజమాని కోసం ఓ మూగజీవి రొదనను చూసిన జనం విశ్వాసం గురించి చర్చించుకున్నారు. అంతిమయాత్ర వరకు పెంచలయ్య భౌతికకాయం వెంట నడిచింది. అంత్యక్రియలు ముగిశాక చింటుని బంధువులు ఇంటికి తీసుకెళ్లారు..

నిరసన ర్యాలీకి ముందు నడుస్తోన్న చింటు

మార్చురీ వద్ద చింటూ ధీనస్థితి

యువ కళాకారుడి హత్యకు ఖండన

ప్రజాశక్తి-కోవూరు అర్బన్ : నెల్లూరులో గంజాయి ముఠా బరితెగించింది. గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తున్న యువకళాకారుడు పెంచలయ్యను మీద విరుచుకుపడింది. తన పిల్లలతో కలిసి వస్తున్న ఆయనపై నిర్దాక్షిణ్యంగా మీద అమానుష దాడికి దిగింది. కత్తులతో వెంటాడి దారుణంగా హత్య చేసింది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన నెల్లూరు నగరంలో కలకలం రేపింది. ఒక పథకం ప్రకారం గంజాయి ముఠా చేసిన ఈ దాడిలో ప్రజానాట్యమండలి కళాకారుడు, సిపిఎం కార్యకర్త కె.పెంచలయ్య (37) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ అమానుష దాడిని సి.పి.ఐ ఆత్మకూరు నియోజకవర్గ సమితీ తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యాదాల మధు ప్రకటనలో తెలిపారు.

ప్రజానాట్యమండలి ఖండన : ప్రజానాట్యమండలి జిల్లాకమిటీ సభ్యుడు పెంచలయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ పేర్కొంది. ప్రజానాట్యమండలి కార్యదర్శి గండవరపు శేషయ్య మండల కమిటీలు సంతాప కార్యక్రమాలు జరిపి 2వ తేదీ జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు.

ఆర్ఎస్ఆర్‌లో హెల్త్ క్యాంప్

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఉన్న రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జువ్వలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సౌజన్యంతో బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు హెల్త్‌చెక్ క్యాంప్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జువ్వలదిన్నె ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డాక్టర్ నిత్య ప్రశాంతి, వారి సిబ్బందితో కళాశాలకు విచ్చేసి ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జువ్వలదిన్నె ప్రైమరీ హెల్త్ సెంటర్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కె.వినోద్ కన్నాతో పాటు ఆశా వర్కర్లైన శైలజ, పి.వి.శేషమ్మ, లిదియా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

'పిఎం శ్రీ' పథకం పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎం శ్రీ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.వెంకటసుబ్బయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్లాస్టింగ్ ఫ్లోరింగ్ పెయింటింగ్స్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు టి వెంకటేశ్వర్లు, టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పౌరుహక్కులపై అవగాహన

ప్రజాశక్తి - ఉదయగిరి : పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శకునాల పల్లి ఎస్‌సి కాలనీలో ప్రజలకు వారు పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో అండ్ పీ ఆర్ డి ఎస్ మోహన్ రావు, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసరాజు, హౌసింగ్ ఏఈ షరీఫ్, ఎఎస్‌డబ్ల్యూ అధికారి రమణయ్య అధికారులు పాల్గొన్నారు.

ఉచితంగా కుట్టు శిక్షణ

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 పథకంలో భాగంగా శనివారం కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో నెల్లూరు పట్టణం నివాసులు సంయుక్త సేవా సంస్థ సభ్యులు కె.శ్రీనివాసరావు, కె.సాయి చైతన్యల సహకారంతో ఎస్‌సి లలిత వారి కుమారుడు జై సాయి రాం భావన్‌ల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా తరగతులను శనివారం కావలి డి.ఎస్.పి. శ్రీధర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో దాతలు కె.శ్రీనివాసరావు, కె.సాయి చైతన్య, డాక్టర్ సిహెచ్ విజయ భాస్కర రావు, మా గార్మెంట్స్ అధినేత ఎంవి నరసింహం, కావలి నియోజకవర్గం పి4 కోఆర్డినేటర్, యంగ్ ప్రొఫెషనల్ గుండెమడుగుల సత్యానందం, సంస్థ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద రావు,ఎం అజిత్ బాబు, షేక్ ఖాదర్ బాషా, కుట్టు శిక్షణా ట్రైనర్ షేక్ ఆయేషా, సీవీపీ యూనిట్ సభ్యులు, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పాల్గొన్నారు. ముందుగా ఎన్‌సి లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఉదయగిరి: మండలస్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను మండల విద్యాశాఖ అధికారులు టి.వెంకటేశ్వర్లు, తోటా శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు మండలంలోని ఉపాధ్యాయులు మొత్తం నాలుగు టీములుగా ఏర్పడి క్రికెట్ పోటీలు ఆడుతున్నారని మధ్యాహ్నం నుంచి ఉపాధ్యాయినీలకు త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటగా బ్యాటింగ్ చేస్తూ ఎంఇఒ తోట శ్రీనివాసులు బరిలో నిలచగా ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు కీపర్‌గా వీడికి క్రికెట్‌ను ప్రారంభించి ఉపాధ్యాయులకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు.

డాక్టర్ ఉమాచంద్‌కు సన్మానం

ప్రజాశక్తి-కావలి : కావలి ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రత్యేక సమావేశం వాయునందన ప్రెస్‌వీధిలోని శ్రీ శ్రీనివాసం కళ్యాణమండపంలో శనివారం అధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య అధ్యక్షతన జరిగింది. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవచేసే కాపాడిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ.ఉమచంద్, ఎమ్‌డీ (జనరల్ మెడిసిన్)ని ఎల్డర్స్ క్లబ్ ప్రత్యేకంగా ఆహ్వానించింది. అనంతరం డాక్టర్ ఏ.ఉమచంద్ ని క్లబ్ దుశ్శాలువతో, పండ్లు తిరుపతి ప్రసాదంతో సత్కరించింది. కార్యక్రమంలో కార్యదర్శి గోపీకృష్ణ, విద్యాసాగర్, పార్వతీ, శంకర్, సి.శారద, నిర్మల వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, బాబూరావు, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హత్యకేసు నిందితుల కోసం గాలింపు

– నిందితుల దాడిలో హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

ప్రజాశక్తి-కోవూరు

ప్రజానాట్యమండలి నెల్లూరు రూరల్ కార్యదర్శి, సిపిఎం సభ్యుడు కే.పెంచలయ్య హత్య కేసులో నిందితులను పట్టుకునేందుకు రూరల్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి పెద్దఎత్తున గాలింపు చర్యలు ప్రారంభించారు. కోవూరు సమీపంలోని షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో నిందితులు దాక్కున్నారన్న కచ్చితమైన సమాచారం రాత్రి 12 గంటల తర్వాత అందడంతో, భారీ బలగంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మొత్తం 100 మందికి పైగా పోలీసులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు సమాచారం. పెంచలయ్య గంజాయి వ్యాపారానికి వ్యతిరేకంగా కఠిన పోరాటం సాగిస్తూ, యువతలో అవగాహన కల్పిస్తూ ఉన్నందున, గంజాయి ముఠా సభ్యులు ఆయనపై కక్ష పెంచుకుని హత్యకు పాల్పడ్డారని విచారణలో అధికారులు వెల్లడించారు. ఈ హత్యలో పది మంది వరకు ప్రమేయం ఉండవచ్చని, వారందరినీ ఇప్పటికే గుర్తించినట్లు రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావు తెలిపారు. హత్య అనంతరం నిందితులు కోవూరు షుగర్ ఫ్యాక్టరీ వెనక మర్రిచెట్టు కింద కూర్చొని మద్యం, గంజాయి

మాట్లాడుతున్న పోలీసులు

సేవిస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందింది. వెంటనే రూరల్ పోలీస్ బృందాలు ప్రాంతాన్ని చుట్టుముట్టి శోధన ప్రారంభించాయి. పోలీసులు దగ్గరకు చేరుతున్నారని గమనించిన నిందితులు పొదల్లోకి పారిపోవడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో నిందితుల్లో ఒకరైన జేమ్స్, అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేసిన హెడ్ కానిస్టేబుల్ పి.ఆదినారాయణపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఆదినారాయణకు మోచేయి, భుజం వద్ద గాయాలయ్యాయి. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో పోలీసులు గాల్లోకి ఒక రౌండ్ కాల్పులు జరిపి హెచ్చరించారు. అయినా జేమ్స్ దాడి ఆగకపోవడంతో, అతడిని అదుపులోకి తేవడానికి కాలి భాగాన్ని లక్ష్యంగా చేసుకుని రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు డిఎస్‌పి తెలిపారు. కాల్పుల్లో జేమ్స్ గాయపడగా, వెంటనే అతడిని, గాయపడిన హెడ్ కానిస్టేబుల్‌ను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరికీ ప్రస్తుతం చికిత్స అందుతోంది. ఈ గందరగోళంలో మిగతా 9మంది నిందితులు ఫ్యాక్టరీ వెనకాల పొదల్లోకి పారిపోయారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బందాలు రాత్రంతా తీవ్ర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రాంతం అడవితో నిండి ఉండటంతో, నిందితులు దాక్కునే అవకాశాల దృష్ట్యా ఉదయం డ్రోన్ల సాయంతో కూడా శోధన కొనసాగించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులందరూ గుర్తింపులో ఉన్నారని, త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని డిఎస్‌పి ధృవీకరించారు. పెంచలయ్య హత్య కేసు జిల్లా మొత్తాన్ని కలవరపరుస్తుండగా, నిందితుల కోసం రాత్రంతా సాగిన ఈ భారీ ఆపరేషన్ స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. గంజాయి ముఠాలపై పెంచలయ్య చేసిన పోరాటం, ఆయన హత్య పోలీసులు చేపట్టిన కఠిన చర్యలుకోవూరు, నెల్లూరు రూరల్ ప్రాంతాల్లో గంజాయి వ్యాపారంపై దృష్టిని మరింత కేంద్రీకరిస్తున్నాయి. నిందితులందరినీ త్వరలోనే పట్టుకుని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

తాళ్ల వెంకయ్య కుటుంబానికి వివిఎస్ఆర్ పరామర్శ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సిపిఎం సీనియర్ నాయకులు తాళ్ల వెంకయ్య కుటుంబాన్ని శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పరామర్శించారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి గ్రామంలో అనారోగ్య కారణంగా గురువారం రాత్రి మృతి చెందిన తాళ్ల వెంకయ్య కుటుంబాన్ని శనివారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం బుచ్చిరెడ్డి పాలెం పట్టణ వాస్తవ్యులు సిపిఎం సీనియర్ నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు సతీమణి నర్మదా అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆయన నివాసానికెళ్లి పరామర్శించారు. ఆయనతోపాటు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కౌలు రైతు

పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్ఆర్

సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం, మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలను మల్లికార్జునరావు, పెనుబల్లి కార్యదర్శి మాధవ, మండల, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-బిట్రగుంట : దిత్వా తుపాను ప్రభావంతో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి బోగోలు పంచాయతీ బేతంపేట గ్రామంలో ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ తెగిపోవడంతో విద్యుత్ సిబ్బందితో మరమ్మతులు చేసినట్లుగా బోగోలు మండల విద్యుత్ శాఖ అధికారి జడ రాయా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను కారణంగా వర్షాలు పడుతున్నప్పుడు విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దని సూచించారు. వర్షాలు, గాలిలు వీచే సమయంలో ప్రజలు బయటికి వెళ్లవద్దని, విద్యుత్ వైర్లు తెగి పడే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కాల్ సెంటర్ ఏర్పాటు..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు జిల్లావ్యాప్తంగా దిత్వా తుపాన్ ప్రభావం ఉండడం వల్ల ఆత్మకూరు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ గంగా ప్రసాద్ ప్రకటన ద్వారా తెలియజేశారు. తుపాను సహాయక చర్యల నిమిత్తం ఆత్మకూరు మున్సిపాలిటీలో 24/7 అత్యవసర కాల్ సెంటర్ "08627-220385" ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు.

వినతిపత్రం అందజేస్తున్న జెవివి, ఎంఆర్‌పిఎస్ నాయకులు

జిల్లా రోడ్డు రవాణాశాఖ అధికారికి వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : వెనుక బడిన ఉదయగిరి పరిసర ప్రాంతాల నుండి నెల్లూరు జిల్లా కేంద్రానికి పనుల నిమిత్తం వ్యాపార నిమిత్తం వందల మంది నెల్లూరు జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తూ ఉన్నారని 8:30 గంటలకు బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజా రవాణ అధికారిని షేక్ షమీంకు జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్. దస్తగిరి అహ్మద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు బాలగురవయ్య వినతిని అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సాయంత్రం నెల్లూరు నుండి ఉదయగిరికి రావాలంటే 7.30 గంటలకు చివరి బస్సు ఉందని తర్వాత రావాలంటే చాలా కష్టనష్టాలతో కూడుకొని ఓర్చుకొని రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. కనుక నెల్లూరు నుండి ఉదయగిరికి రావడానికి చివరి బస్సుగా 8:30 నిమిషాలకు బస్సును ఏర్పాటు తోపాటు ఉదయగిరి నుండి చెన్నైకు హాస్పిటల్స్ వలసల వ్యాపార నిమిత్తం రాకపోకలు సాగిస్తూ వారు ముసలివారు వృద్ధులు పిల్లలు ఆడవారు ప్రయాణం చేయాలంటే ప్రస్తుతం ఉన్న బస్సులు చాలా ఇబ్బందికరంగా ఉందని ఉదయగిరి నుండి చెన్నైకు సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయాలని, ఉదయగిరి నుండి విశాఖ పట్నంకు స్లీపర్ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారిని వెంటనే నెల్లూరులో 7:30 చివరి బస్సు సర్వీసును 8:30గంటలకి మార్చాలని డిఎం రమేష్ కుమార్ సిబ్బందికి ఆదేశించారు. త్వరలోనే మిగతా సమస్యలను పరిష్కరిస్తామ న్నారు. కార్యక్రమంలో గురవయ్య కే పెంచలయ్య, జి రాజా, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

క్రీడాపోటీల ఎంపికలు

ప్రజాశక్తి-కావలి : కావలి మండలంలోని ఉపాధ్యాయులకు మహిళ ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ సెలక్షన్స్ శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో జరిగాయి. దానిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు డివిజన్ స్థాయి పోటీలకు కావలి మండలం తరపున డివిజన్ స్థాయి గవర్నమెంట్ క్రీడల్లో పాల్గొంటారని ఎంఇఒ గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు, కోఆర్డినేటర్ చిరంజీవి, గ్రామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిపిఎం కుటుంబాలకు ప్రసన్న పరామర్శ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సిపిఎం సీనియర్ నాయకుల కుటుంబాలను మాజీ మంత్రి నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం అంబేద్కర్ నగర్లో జొన్నలగడ్డ వెంకమరాజు సతీమణి నర్మదా ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడంతో సతీవియోగం పొందిన వెంకమరాజును శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. వెంకమరాజు కాసేపు మాట్లాడి పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. వెంకమ రాజు కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. అనంతరం మండలంలోని పెనుబల్లి గ్రామంలో వృద్ధాప్య అనారోగ్య కారణంగా గురువారం రాత్రి మరణించిన సిపిఎం సీనియర్ నాయకులు తాళ్ల వెంకయ్య నివాసానికి వెళ్లి ఆయన సతీమణిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఉత్తర క్రియలు కుటుంబ సభ్యులు, పార్టీ సభ్యులు జరుపుతుండగా ఆ

సిపిఎం నాయకులతో మాట్లాడుతున్న నల్లపరెడ్డి

కార్యక్రమంలో ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొని నివాళు లర్పించారు. ఆయనతోపాటు బుచ్చిటౌన్, రూరల్ వైసిపి కన్వీనర్లు షేక్ షాహుల్, చెర్లో సతీష్ రెడ్డి, వైసిపి నాయకులు ఇప్పగుంట విజయభాస్కర రెడ్డి, కోడూరు మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ యానాది రెడ్డి, మోర్ల భరత్, కడివేటి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సభ్యుడు నేత్రదానం

ప్రజాశక్తి-కావలి

పసుపులేటి శివకుమార్ (ఫైల్)

కావలి పట్టణం, వికృతి వారి వీధికి చెందిన కావలి రెడ్‌క్రాస్ జీవిత సభ్యుడు పసుపులేటి శివకుమార్ (56) శనివారం తెల్లవారు జామున వారి స్వగృహం లో మరణించారు. వారి సమీప బంధువు పోలు వెంకట గిరిప్రసాద్, రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి ప్రేరణతో కుటుంబ సభ్యులు పసుపులేటి విజయలక్ష్మి (భార్య), పి.శ్వేత, పి.శిల్ప (కుమార్తెలు) అంగీకారంతో శివకుమార్ నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు. ఆయన కార్నియాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ నేత్రదాన ప్రశంసాపత్రాన్ని కుటుంబసభ్యులకు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కావలి రెడ్‌క్రాస్ జీవితసభ్యులు ఆవుల విజయ్ కుమార్, నరసాపురం రాము తదితరులు నేత్రదాత భౌతికకాయానికి నివాళు లర్పించారు. కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ ఇది కావలి రెడ్‌క్రాస్, అభయం సంస్థల ఆధ్వర్యంలో జరిగిన 153వ నేత్రదానమని పేర్కొన్నారు. మరణానంతరం నేత్రదానం చేయ్యడానికి రెడ్‌క్రాస్ లేదా అభయం సేవ సంస్థ కార్యాలయాలలో సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి కోవూరు: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి కోరారు. కోవూరులోని తన కార్యాలయంలో జరిపిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల విషయంలో దేశంలో రాష్ట్రం 8వ స్థానంలో ఉండగా, రాష్ట్రంలో ఎస్‌పిఎస్ నెల్లూరు జిల్లా మొదటి స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రమాదాలలో 79శాతం అతివేగం వల్ల, మిగిలినవి మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్లలో మాట్లాడడం వల్ల జరుగుతున్నాయని వివరించారు. జాతీయ రహదారులపై 42శాతం, రాష్ట్ర రహదారులపై 21శాతం, ముఖ్యంగా ద్విచక్ర వాహనాల వల్ల మూడో వంతు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతూ తన పర్యటనలో రెడ్డి పిలుపునిచ్చారు.

తృటిలో తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు సమీపంలోని లారీ యార్డు వద్ద జాతీయ రహదారిపై శనివారం ఓ లారీ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి డివైడర్‌ను ఢీ కొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ క్రమంలో లారీ కొంచెం ముందుకు వచ్చి వుంటే కిందనున్న రైలు పట్టాలపై పడి పెను ప్రమాదం జరిగి ఉండేది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ అప్రమత్తమై బ్రేక్ వేయడంతో కింద పడకుండా బ్రిడ్జి అంచున ఇనుప డివైడర్‌ను ఢీ కొట్టి ఆగింది.

పోలీసులకు గంజాయి ముఠా సవాల్..

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో గంజాయి విక్రయాలను అడ్డుకుంటామని, అక్రమంగా గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పిడి కేసులు సైతం బనాయిస్తామంటూ పోలీసు ఉన్నతాధికారులు చేస్తున్న హెచ్చరికలు కాగితాలకు మాత్రమే పరిమితం అయిపోతున్నాయన్న వాదనలు నగరంలో భలంగా వినిపిస్తున్నాయి. పోలీసు అధికారులు నగరంలో కార్డన్ సర్చ్ నిర్వహించి గంజాయి 22.4 కేజీల గంజాయి, రూ.37 లక్షల 50 వేలు విలువ చేసే నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ మరుసటి రోజు ఆర్‌డిటి కాలనీ ప్రాంతంలో ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శి కె.పెంచలయ్య అనే కళాకారుడు గంజాయి, డ్రగ్స్ అమ్మకాలకు అడ్డుతగులుతున్నాడన్న కారణంగా గంజాయి ముఠా సభ్యులు కత్తులతో విచ్చక్షణా రహితంగా దాడి చేసి హత్యకు పాల్పడటం రాష్ట్రంలోనే కలకలం రేపింది. ఈ ముఠా సభ్యులను అరెస్టు చేసేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నంలో ఆ ముఠాకు చెందిన ఓ సభ్యుడు పోలీసు హెడ్‌కానిస్టేబుల్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. గతంలో ప్రస్తుతం రూరల్ డిఎస్‌పి పైకి గంజాయి ముఠాకు చెందిన మరో నిందితుడు వేగంగా వాహనాన్ని నడపడంతో తృటిలో ప్రమాదాన్ని తప్పించుకొని గాయాలతో బయట పడ్డాడు. వరుస ఘటనలు పరిశీలిస్తే గంజాయి ముఠా సభ్యులు పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా యథేచ్ఛగా తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు కఠినమైన నిర్ణయాలు తీసుకోని గంజాయి బ్యాచ్‌ల ఆటకట్టించేందుకు గట్టి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిన అవసరం ఉంది. మున్సిపల్ కార్మికులు గతంలో సమ్మె చేసిన కాలానికి సంబంధించిన వేతనాలు అందజేయాలంటూ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట నిరవధిక నిరసన ధర్నాలు చేస్తున్నారు. ఈ నిరసన ధర్నాలు 25 రోజుల నుంచి చేస్తున్నా అధికారులు పట్టించుకోకుండా వ్యవహరించడం పలు విమర్శలకు దారి తీస్తుంది. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ అమలు చేయాలని నిర్ణయం తీసుకోని అందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేసింది. దానిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఒక్క రోజు సమ్మెను నిర్వహించాలని పిలుపునిచ్చాయి. ఈ పిలులో భాగంగా నగరంలో కార్మిక సంఘాలు భారీ స్థాయిలో ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టింది. పోలీసులు అరెస్టు చేసిన మావోయిస్టులను తక్షణమే న్యాయస్థానం ముందు హాజరు పరచాలని, ఆపరేషన్ కగార్ పేరుతో నిర్వహిస్తున్న మారణహోమం నిలిపి వేయాలని వామపక్షపార్టీలు డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఏలూరు ఆర్‌టిసి డిపోకు అనుబంధ పెట్రో, డిజల్ దుకాణంలో జరిగిన అవినీతి అక్రమాలకు ఎటువంటి సబంధం లేని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులను సెస్పెండ్ చేయడం దారుణమని, ఈ అవినీతి అక్రమంతో సంబంధం ఉన్న అసలైన నిందితులను అదుపులోకి తీసుకోని కఠినంగా శిక్షించాలని, అక్రమ సస్పెషన్లు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నగరంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

వీక్షణం

జిల్లా ఆర్ఎంకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరు జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షామీంను ఆర్‌టిసి డిఎం రమేష్‌కుమార్, ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా నాయకులు ఎస్థాని కార్యాలయ సిబ్బంది పలు కార్మిక నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతంకు మొదటగా ఆర్‌టిసి డిపో తనిఖీకి వచ్చిన అధికారిని సన్మానించడం సంతోషంగా ఉందని స్థానిక కార్మిక సమస్యలను ఆమెకు వివరించామన్నారు. అనంతరం కండక్టర్ వి.కరుణాకర్ రిటర్మెంట్ సన్మానంలో పాల్గొనడం మరింత సంతోషంగా ఉందని డిపో కార్మికుల తరఫున ఆమెకు అభినందనలు తెలిపారు. పలువురు డిపో అధికారులు కార్మికులు సన్మాన గ్రహీతను ఘనంగా సత్కరించి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిత్య బోధనలో నిమగ్నమై ఉండే ఉపాధ్యాయులకు కాస్త ఆటవిడుపుగా ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో జరుగుతున్న క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాల భాగంగా, ఎంఇఒ-2 చలపతిరావు ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీలను, ఉపాధ్యాయులకు (పురుషులకు) ఎస్ఆర్‌జె డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. మండల విద్యాధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను మండల కోఆర్డినేటర్ కావటి వెంకట కృష్ణయ్య సమన్వయం చేస్తూ మొత్తం కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపారు. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరి చిన జట్లను డివిజన్ స్థాయి పోటీలకు అధికారికంగా ఎంపిక చేసినట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. రాష్ట్ర స్థాయికి ప్రతినిధులను పంపే దిశగా ఈ పోటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. క్రీడలు ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో శారీరక, మానసిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, నిర్వాహకులకు సమన్వయ కర్త వెంకట కృష్ణయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.

O.S.No. 2 / 2025

State Bank of India,
Ramalingapuram Branch, Nellore,
Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
Sai Pranav Kalluru - Defendant

Notice

To,
Sai Pranav Kalluru,
residing at G3, Ground Floor,
Pavani Park, Magunta Layout, Nellore,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే11-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III rd District Judge. Nellore

P.O.P.No. 112 / 2022

Davuluri Suhasini - Petitioner
Vs
1. Kothapalli Bharath Sai
and 2 others - Respondents

Notice to 1st Respondent

R1. Kothapalli Bharath Sai
S/o. **Venkateswera Rao** (Late)
Hindu aged about 30 years
Flat No.28, Ganesh Gardens
Venkatachalam Village and Mandal
Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు మీ మీద పై వారి కోర్టులో పి.ఓ.పి.నెం.112/2022 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే19-12-2025ది** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sd. Nasar basha
K. Avinash
Advocates, Nellore.
Cell: **80749 33483**

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : గూడూరు

O.S.No.351/2021

అబ్బూరి వేణుగోపాల రావు – వాది
Vs
1. మేరిగ నందకుమార్ (Died) LRs
2. మేరిగ నారాయణప్రియ
మరియు ఇతరులు – ప్రతివాదులు

Notice

To,
2. మేరిగ నారాయణప్రియ, W/o Late **నంద కుమార్,** రాపూర్ (v) పోస్ట్ (m), నెల్లూరు జిల్లా.
3. మేరిగ ప్రియాంక, D/o Late **నంద కుమార్,**
4. మేరిగ మౌనిక, D/o Late **నంద కుమార్,**
5. మేరిగ తేజస్, D/o Late **నంద కుమార్,**
2 to 5 are residents of నరసింగరావుపేట, ఆదాయపు పన్ను శాఖ కార్యాలయం ఎదురుగా, గూడూరు పట్టణం మరియు మండలం, తిరుపతి జిల్లా.

సమన్లు / నోటీసు

పై పేర్కొన్న O.S.No.351/2021 లో Pronote బాకీ వసూలు నిమిత్తం వాది దావా దాఖలు చేసినందున పై కోర్టు ముందు దావా పెండింగ్‌లో ఉన్నది. ప్రతివాదులు కోర్టుకు హాజరు కాకపోవడంతో, కోర్టు ఆదేశాల మేరకు ఈ ప్రచురణ సమన్లు జారీ చేయబడుచున్నవి. అందువలన ప్రతివాదులు / మీరు ఈ ప్రకటన గమనించిన వెంటనే, **తే17-12-2025ది** న **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు ఎదుట వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. హాజరుకాని పక్షంలో మీపై ఏకపక్షంగా విచారణ జరిపి తుదితీర్పు ఇవ్వబడును.
విచారణ తేది: **17-12-2025**

(ఇది కోర్టు ఆదేశానుసారం ప్రచురించబడినది)

ఇట్లు
ఎన్.వెంగళరెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్, గూడూరు. సెల్: **98496 09176**

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 12/2025
O.S.No. 276/2017

బత్తిన నిర్మల దేవి - DHR
వర్సెస్
గుత్తా మహేంద్ర - JDR

టు,
గుత్తా మహేంద్ర,
S/o **మాలకొండయ్య,** దప్పళంపాడు గ్రామం, గుడ్లూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో మీరు జె.డి.ఆర్.గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు డి.హెచ్.ఆర్ నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబరు డిక్రీ అమలు పిటిషన్‌ను **తేది: 04-12-2025** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 04-12-2025

ఇట్లు
సిహెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

పార్టనర్ షిప్ రద్దు ప్రకటన

1. గోగుల నరేంద్రకుమార్ తండ్రి గోగుల సత్యమూర్తి, 2. గోగుల గీతా మాధవి భర్త గోగుల నరేంద్రకుమార్, 3. కొమ్మన శ్రీనివాసకుమార్ తండ్రి కొమ్మన వెంకటరమణరావు, 4. కొమ్మన్న అనూరాధ భర్త డా.కొమ్మన శ్రీనివాస కుమార్, 5.పసుపులేటి మల్లికార్జునరావు తండ్రి పసుపులేటి రమణయ్య, 6. పసుపులేటి సాయిలక్ష్మీ భర్త పసుపులేటి మల్లికార్జునరావు అను మేము ఆరుగురు పార్టనర్లుగా నెల్లూరుకు చెందిన M/s. Shri Associates, Firm REgd. No.20 of 2016 అను పార్టనర్‌షిప్ ఫర్మ్ 14-08-2025న రద్దు Dissolved కాబడినది. ఈ విషయాన్ని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయున్నాము.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

చిటాని సుగుణ కుమారి, భర్త **విష్ణువర్ధన్ రెడ్డి,** డోర్ నెం.45/142-ఎ58 రు, నెం.1 రు ప్లాటు, రోడ్ నెం.3 రు, రామలింగేశ్వర నగర్, వెంకటరమణ కాలనీ, కర్నూలు జిల్లా అను నేను. నాకు సంబంధించిన తమిళనాడు స్టేట్, తిరువళ్ళూరు జిల్లా, తిరువళ్ళూరు తాలూకా, అయల్‌చెరి గ్రామంలోని సర్వే నెం.135/1 రులోని గోమతి అమ్మణ్ నగర్ ఎక్స్‌టన్షన్, నెం.5 రు ప్లాటును విక్రయించుటకు ఆస్థియొక్క **ఒరిజినల్ డాక్యుమెంటు నెం.1926/2017** (SRO, Arani) **రు** ను తీసుకొని నేను తే22-11-2025దిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటాచలంలోని నా శ్రేయోభిలాషిని కలిసి సదరు దస్తావేజును చూపించి అక్కడే జెరాక్స్ కొరకు పోవుచుండగా మార్గ మధ్యములో పోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ కనిపించలేదు. ఎవ్వరికైనా సదరు **ఒరిజినల్ డాక్యుమెంటు నెం.1926/2017 రు** దొరికిన యెడల పై తెలిపిన అడ్రస్సుకు తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది.

శ్రీ మహారాజశ్రీ సివిల్ జడ్జి, (సీనియర్ డివిజన్) కోర్టు: కావలి..

ఐ.ఏ.నెం.150/2019
ఓ.ఎస్. నెం 175/2011

బిట్వీన్ :
నంబూరి మోక్షజ్ఞ – వాది/ పిటిషనర్
వర్సెస్
నంబూరి సుధాకర్
మరియు 8 మంది ఇతరులు
– ప్రతివాదులు/రెస్పాండెంట్స్

నోటీసు

టు,
ఆర్.8) **యాగటిలసంజయ్,** తండ్రి **సుబ్బయ్య,** హిందువు, వయసు 27 సం.లు, ప్రైవేటు ఎంప్లాయి.
ఆర్.9) **యాగటిల సంజన,** తండ్రి **సుబ్బయ్య,** హిందువు, వయస్సు 20 సం.లు, ప్రైవేటు ఎంప్లాయి. పై వారి నివాసం తిరిపి నాయుడు పల్లి గ్రామం & పోస్టు, చేజర్ల మండలం, శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈ నంబరున వాది / పిటిషనరుమీ పై Sec. 151 C.P.C ప్రకారం పిటిషన్ దాఖలు చేసికొని ఉండి ఉన్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **తే.01-12-2025ది.**కి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు **ఆరోజు ఉదయం 10.30 గం. లకు** పై కోర్టు నందు స్వయముగా గాని, లేక మీ తరుపు వకీలు ద్వారా గాని హాజరై, అక్షేపణలు తెలుపు కొనవలెను.లేని యెడల పై తెలిపిన కేసు మీపైన పరోక్షమున తీర్మానం శ్రీ కోర్టు వారు చేయగలరు.

వాయిదాతేది: 1-12-2025.

ఇట్లు,
జి.రాజేంద్రవరప్రసాద్
పి.వి.రమణారెడ్డి
జి.రవీన
యం.ప్రశాంతి
జె.సతీష్ కుమార్
పిటిషనర్ తరుపు న్యాయవాదులు, కావలి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ అయిన గంట సుబ్బరాయుడు వారి కుమార్తెలైన **1) గంట శ్రీవాణికి** సంబంధించిన బుచ్చిరెడ్డిపాళెం పంచాయితీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వవ్వేరు గ్రామ సర్వే నెం.80 రు లో రాఘవేంద్ర నగర్ లే-అవుట్ నందు బుచ్చిరెడ్డిపాళెం సబ్-రిజిస్ట్రారు ఆఫీసుకు సంబంధించిన ప్లాటు నెం.232 రు, ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు నెం.4215/2025 రు, **2) గంట శ్రీలేఖ** ప్లాటు నెం.231 రు, ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు నెం.4216/2025 ర్లుగా కొనుగోలు చేసుకొని రిజిష్టరు చేసుకొనివున్నారు. తే26-11-2025 దిన సదరు ఒరిజినల్ రిజిష్టర్డు దస్తావేజులు మరియు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు ను నా క్లయింట్ అయిన శ్రీ గంట సుబ్బరాయుడు తీసుకొని బ్యాంకు నందు లోను కొరకు వివరములు తెలుసుకొనుటకు నా క్లయింట్ తన స్వగ్రామమైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం గ్రామం నుండి బస్సులో ప్రయాణం చేసి ఆత్మకూరు బస్టాండ్‌లో దిగి నవాబుపేట, తడికల బజార్‌లో ఉన్న బ్యాంకు వద్దకు పోవుచుండు మార్గమధ్యములో సదరు ప్లాట్లుకు సంబంధించిన **ఒరిజినల్ రిజిష్టర్డు లింకు డాక్యుమెంట్లు నెం.1496/2005, 3360/2008, 216/2009, 1463/2011 ర్లు** గల ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు నా క్లయింట్ వద్దవున్న ప్లాస్టిక్ సంచిలో నుండి జారిపడిపోయినవి. నా క్లయింటు చుట్టు ప్రక్కల విచారించగా దొరకలేదు. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు ఎవరికైన దొరికినచో యీ క్రింది చిరునామాలో ఇచ్చి తగిన పారితోషికము పొంగలరు.

కౌంటర్ సంతకం
గంట సుబ్బరాయుడు
సెల్ నెం.**8008444105**

ఇట్లు
చెన్నారెడ్డి రామగోపాల్ రెడ్డి,
బి.కాం., బి.యల్.,
అడ్వకేటు,
బి-7, ఆర్.ఆర్.బిల్డింగ్,
జిల్లా కోర్టు ఎదురుగా, నెల్లూరు.
సెల్: **9440533170**

NELLORE MUNICIPAL CORPORATION

నోటీసు తేది: 30-11-2025

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 24 వార్డు నందు గల ఈ క్రింది తెలుపబడిన పట్టిక ప్రకారం లే-అవుట్ అనుమతి కొరకు కోరియున్నారు.

SL. No.	TLP.No	OWNER	SY.No	Extent in (Ac. or Sq.mts)	Location
1	1031/ 0013/ LP/ NMC/ 2025	1) Green Home Villas India Private Limited, Rep. By Its Managing Director Bollineni Hazarath Rao, 2) N.Mallikarjuna Reddy, 3) P.Sudheerbabu, 4)P.Kameswaramma, 5) I.Srinivasulu Reddy, 6)K.Dillip Kumar Reddy, 7) E. Sireesha, 8) Y.Sundeep Reddy, 9) Y.Sahitya, 10) B.Demudu, All Are Represented Through Their JD GPA Agent: Green Home Villas India Private Limited, Rep. By Its Managing Director Bollineni Hazarath Rao	181-2-A1, 181-2-A1A, 181/2A2, 182-2A2, 182-2B2, 183-1, 183-2-A, 183-2A1, 183-2-B, 183-2B1, 184, 184-4A,184-4B, 184-4C,184-4D,184-3, 184-2, 187-A, 188-1B, 188-1A, 188- 2A1B. 188-2B, 194/1A, 194/1E, 194/1C	22.3193 Acres or 92409.96 Sq.mts	Kanupartipadu

నోట్:-కావున పైన తెలిపిన లే అవుట్ల అనుమతి మంజూరు నిమిత్తమై ఏదేని అభ్యంతరములు ఉన్నయెడల, సంబంధిత రికార్డులు / డాక్యుమెంట్లతో నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయము నందు లిఖిత పూర్వకముగా, ఈ నోటిపికేషన్ వెలువడిన రోజు నుండి ఏడు రోజుల లోపల మీ యొక్క అభ్యంతరాలను తెలియచేయవలసినదిగా కోరడమైనది.

Commissioner, Nellore Municipal Corporation.